నేటి దినపత్రిక
# సూర్య
గురువారం04
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# కదం తొక్కిన అంగన్వాడీ కార్మికులు

**- నెల్లూరు కలెక్టరేట్ ముట్టడికి యత్నం**

**-ఇనుప కంచెలు వేసిన పోలీస్ అధికారులు**





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** తమ న్యాయమైన డిమాండ్ల కోసం 23 రోజుల నుంచి అనేక రూపాల్లో శాంతియుతంగా ధర్నాలు చేస్తున్న అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా బుధవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఏబీఎన్ కాంపౌండ్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఈ ప్రదర్శన సాగింది. వందలాది మంది అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్దకు చేరుకొని అక్కడ బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ గత 23 రోజులుగా అంగన్వాడీలు తమ వేతనాలు పెంచాలని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో కనీస చలనం లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర



వస్తువులకు అనుగుణంగా అంగన్వాడీలకు 26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు తెలంగాణ లో ఇస్తున్న వేతనం కంటే అదనంగా ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. సిఐటియు నేత రెహానా బేగం మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించే వరకు తమ పోరాటం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు ప్రసాదు, జి నాగేశ్వరరావు, షాహినా బేగం, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీనియర్ నేత సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు

## అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**...జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**రాబోయే పార్లమెంట్ అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికలకు కౌంటింగ్ కేంద్రం గా ఎంపిక చేసే కళాశాలలో స్ట్రాంగ్ రూంలు,కౌంటింగ్ హల్ లలో అన్ని వసతులు సక్రమం గా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని నెల్లూరు ఆర్డీఓ ను కలెక్టర్ ఆదేశించారు . కౌటింగ్ కేంద్రం లో తీసుకోవలసిన జాగ్రత్తల పై జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్,జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి , జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ లతో బుధవారం కలెక్టర్ కార్యాలయం లో చర్చించారు.కౌంటింగ్ కేంద్రంలో విద్యుత్,బారికేడింగ్,సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై నెల్లూరు ఆర్డీఓ,జిల్లాలోని డి.ఎస్.పిలకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎస్పీ,జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ లవన్న,ఆర్డీఓ మలోల, డి.ఎస్.పిలు వీరాంజనేయ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,వెంకట రమణ, కోటారెడ్డి,స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు రసవత్తరంగా సాగాయి- ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు రెండవ రోజు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ పోటీలు నువ్వా నేనా అన్నట్లు రసవత్తరంగా సాగాయని ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుద్యం కలిగి ఉండటం చాలా ముఖ్యం అన్నారు.పోలీసుశాఖలో స్పోర్ట్స్

మిగతా 2లో

## జనం కోసం జనసేనకు మంచి ఆదరణ

**- జనసేన నగర అధ్యక్షులు సుజయ్ బాబు.**



**నెల్లూరు మేజర్ న్యూస్:** జనం కోసం జనసేన కార్యక్రమానికి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు తెలిపారు. బుధవారం నగరంలోని 47వ డివిజన్ కుక్కలగుంట నుంచి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ ఉన్న దుకాణాలకు వెళ్లి కరపత్రాలను

మిగతా 2లో

# వైయస్సార్ ఫంక్షన్ కానుక కింద ప్రతినెల 95.98 కోట్లు



### ... జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**జిల్లాలో మొత్తం 3,19,952 మంది వైఎస్ఆర్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు ప్రతి నెలా 95.98 కోట్ల రూపాయలు పెన్షన్ క్రింద ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు.

వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ. 3 వేలు అందించే కార్యక్రమాన్ని బుధవారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారభించారు. ఈ సంధర్భంగా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పెన్షన్ పెంపు కానుక పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, డీఆర్డీఏ పిడి సాంబశివా రెడ్డి, పెన్షన్ మంజూరైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, వైఎస్ఆర్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు 3 వేల రూపాయల పింఛన్ ను అందచేశారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకం క్రింద పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగా ముఖ్యమైన కార్యక్రమం వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక అని అన్నారు. ఎలాంటి ఆసరా లేని పెద్ద వయస్సు కలిగిన వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఆరోగ్య పరిస్థితి బాగాలేని వారికి తదితరులకు వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక క్రింద ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందచేయడం జరుగుచున్నదన్నారు. 2019 నుండి ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుతూ 2024 జనవరి 1వ తేదీ నుండి 3 వేల రూపాయలకు పెంచుతూ ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు కాకినాడలో ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపల్, మండలాల్లో సంబంధిత శాసన సభ్యులను భాగస్వాములను చేసి పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక లబ్ధిదారులందరికి ఆయా మండలాల్లో నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 8వ తేదీ లోపు పెన్షన్ ను అందచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలుపుకొని మొత్తం 3,19,952 మందికి ప్రతి నెలా 95.98 కోట్ల రూపాయలు పెన్షన్ క్రింద అందచేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందచేయడం జరుగుచున్నదని, పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కృషి చేస్తున్న వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందికి ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియచేసారు.

**వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక లబ్ధిదారుల అభిప్రాయాలు :**

1. నాకు ఈ పెన్షన్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది : చెరుకూరు కృష్ణయ్య, (70 సంవత్సరాలు), మూలాపేట, నెల్లూరు నగరం.

నేను వృద్దాప్య పింఛన్ తీసుకోవడం జరుగుచున్నదని, ఈ పెన్షన్ నాకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. గతంలో పింఛన్ కొరకు ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఎదురుచూసే పరిస్థితి వుండేదని, నేడు ఆ పరిస్థితి లేదని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారులు వున్న చోటుకే వాలంటీర్ ద్వారా పెన్షన్ అందించడం ఎంతో సంతోషంగా వుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందచేసిన ఘనత జగనన్న కే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఈ నెల 3వేల రూపాయలు పింఛన్ అందచేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

2. కుటుంబ పెద్దగా అండగా నిలుస్తున్న జగనన్న : పొన్నూరు బుజ్జమ్మ 46 వ వార్డు, కాపు వీధి, నెల్లూరు నగరం.(పెన్షన్ లబ్ధిదారులు)

నా భర్త చనిపోవడంతో నేను వితంతు పెన్షన్ పొందుతున్నాను. నేను గత 5 సంవత్సరాల నుండి పింఛన్ తీసుకుంటున్నాను. వాలంటీర్ ప్రతినెల ఒకటో తారీఖునే మా ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారు. వితంతు పెన్షన్ కింద తనకు అందుతున్న పెన్షన్ నా కుటుంబ పోషణకు ఎంతగానో ఆదుకుంటున్నదన్నారు. ప్రస్తుతం తాను పొందుతున్న రూ. 2,750 పెన్షన్ తనకు తన కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తున్నదని, ఈ పెన్షన్ ను 2024 జనవరి 1 వ తేదీ నుండి రూ.3 వేలు గా పెంచి ఇవ్వడం మాలాంటి ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగిస్తుందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుతూ ఈ నెల నుండి 3 వేల రూపాయలు పింఛన్ ను అందచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడివుంటానని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు పేట నాయకుల శుభాకాంక్షలు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**2024 నూతన సంవత్సర సందర్భంగా సుళ్ళూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను నెల్లూరులోని ఆయన నివాసంలో నాయుడుపేట మండల అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కటకం జయరామయ్య మొదలగు నాయకులు సంజీవయ్యను కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 లో ఆయనకు అన్ని శుభాలే జరగాలని సుళ్ళూరుపేట ఎమ్మెల్యేగా మూడోసారి అత్యధిక మెజారిటీతో నియోజకవర్గ ప్రజలు ఆయనను గెలిపించాలని ఆశ భావం వ్యక్తం చేశారు.



# సమ్మె విరమించ కుంటే ..శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం

## సిడిపిఓ ముని కుమారి

**కోట, మేజర్ న్యూస్** వేతనాల పెంపు కోసం కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కోట, వాకాడు ,చిట్టమూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈనెల 5వ తేదీ లోగా సమ్మెను విరమించి విధుల్లో చేరాలని లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని బుదవారం సిడిపిఓ ముని కుమారి తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ ముని కుమారి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు డిసెంబర్ 12వ తారీకు నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో తల్లిదండ్రులే పిల్లలను అంగన్వాడి సెంటర్లకు తీసుకొస్తున్నారన్నారు. ప్రతినెల రెండవ శుక్రవారం ,నాలుగవ శుక్రవారం వైయస్సార్ కిట్లు, బాలామృతమును గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,పిల్లలకు పంపిణీ చేయాలన్నారు. అంగన్వాడీలు సమ్మెలో ఉండడంతో పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్థిక శాఖ అనేక దపాలుగా చర్చలు జరిపి కొన్నింటిని అంగీకరించి జీవో జారీ చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్లకు గరిష్ట వయోపరిమితి 62 సంవత్సరాలు చేయడం జరిగిందని .. సూపర్వైజర్లుగా, ప్రమోషన్లు ఇచ్చి560



గ్రేడ్– 2 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలలో జగనన్న విద్యా దీవెన, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, తదితర పథకాలను అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు వర్తింపచేయడమే కాకుండా జీవిత బీమా, ప్రమాద బీమా 2 లక్షలు వరకు చెల్లించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీలు కోరిన డిమాండ్లలో దాదాపు అన్ని డిమాండ్లు పరిష్కరించడం జరిగిందని.. ఒక్క వేతనం పెంపు విషయమై రెండు నెలల తర్వాత పరిశీలిస్తామని ప్రభుత్వం చెబుతుందని పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు.గర్భిణీ స్త్రీలు ,పిల్లలు, బాలింతలు పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకొని సమ్మెను విరమింపజేయాలనివిజ్ఞప్తి చేస్తున్నాం. జనవరి 5వ తేదీలోగా విధులకు హాజరు కావలసిందిగా కోరుచున్నాము. ఒకవేళ సమ్మె విరమింప చేయని యెడల ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి శాఖాపరమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

# పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు రసవత్తరంగా సాగాయి-ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



అండ్ గేమ్స్ నిర్వహించడం ఆనవాయితీ.సమన్వయముతో పనిచేస్తే ఎంతటి కష్టమైనా పనినైనా సులభంగా ఎదుర్కొని విజయం సాధించవచ్చు.క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొని తమ నైపుణ్యత, ప్రతిభను చాటారు.జిల్లా అన్నీ పోలీస్ సబ్ డివిజన్ల నుండి పాల్గొన్న పోలీసు అధికారులు, డి. పి. ఓ, హెూం గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.4 న గురువారం ముగియనున్న జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ విజయోత్సవాల మధ్య మీట్ ముగింపు పలకాలని సూచన చేశారు.ఈ రోజు 100 మీటర్స్ ఉమెన్ ఫైనల్స్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, డిస్కస్ త్రో, హాకీ, వాలీబాల్, కబడ్డీ, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, మహిళలకు కేరంబోర్డ్, షటిల్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ ఫుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో విభాగాలల్లో పోటీలు జరిగాయని పేర్కొన్నారు.

# జనం కోసం జనసేనకు మంచి ఆదరణ

అందజేశారు. ఆ ప్రాంతంలో బంగారు తీగ కార్మికులు ఉన్న నేపథ్యంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ వైఫల్యాలను సూచించే కరపత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సమయానికి జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. యెక్కడ చూసిన గుంతలు పడిన రోడ్లు దర్శనమిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్వర్ భాషా , 47,48 డివిజన్ ఇంచార్జ్ శ్రీమంతుల కిషోర్ , సురేష్ నగర డివిజన్ అధ్యక్షులు , పవన్ యాదవ్ , శ్రీను ముదిరాజ్ , శనివారపు అజయ్ బాబు , ఉదయ్ , జీవన్ , బాలాజీ , డేవిడ్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నవాబుపేట శివాలయంలో ప్రత్యేక పూజలు.

### - శబరిమలైకు వెళుతున్న అయ్యప్పస్వాములకు ఘన సత్కారం-మాజీ మంత్రి నారాయణ.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని నవాబుపేట శివాలయంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు టీడీపీ శ్రేణులు, అయ్యప్పస్వాములు ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశంపార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి అయ్యప్పస్వామి మాల ధరించి నిష్టతో దీక్షలు చేసి అనంతరం శబరిమలైకు వెళుతున్న క్రమంలో మాజీ మంత్రి నారాయణను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో అయ్యప్పస్వాములను ఆయన ఘనంగా సత్కరించి స్వామివారి కృపాకటాక్షం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. శబరిమలై యాత్ర అంతా సవ్యంగా సాగాలని వారిని సాగనంపారు. ముందుగా శివాలయంలోని స్వామి, అమ్మవార్లకు మాజీ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆలయ వద్ద భక్తులను ఆయన ఆప్యాయంగా పలకరించారు.

### వాకాడు లో సావిత్రి భాయ్ పూలే జయంతి



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో బుధవారం భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు , బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన సంఘసంస్కర్తని సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల నందు పనిచేయుచున్న మహిళ ఉపాధ్యాయురాలాలని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పొదలకూరు మండల బీసీ సంక్షేమ సంఘం



**పొదలకూరు మేజర్ న్యూస్..**స్థానిక పొదలకూరులోని సినిమా హాలు సెంటర్ వద్ద ఉన్న ఆఫీసులో సంఘసంస్కర్త సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలను స్థానిక బీసీ సంక్షేమ సంఘం ఘనంగా ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి ఆమె చేసిన పలు కార్యక్రమాల గురించి మహిళ ఉపాధ్యాయురాలు మాడా కామేశ్వరి గారు మాట్లాడుతూ చిన్నతనంలోనే బాల్య వివాహము జరిగిన సావిత్రిబాయి పూలే గారిని వారి భర్త అయిన జ్యోతిరావు పూలే గారు చదివించి ఉపాధ్యాయురాలని చేశారని తెలియజేశారు.బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీవూకోటి లక్ష్మీ నారాయణ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని తెలియజేసిఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి జరుగుతుందని నమ్మిన ఆమె తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి పూణేలో 1848 జనవరి 1న మొట్టమొదటి బాలికల పాఠశాలను నిర్మించారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తుమ్మల శ్రీనివాసులు, మస్తానయ్య, సిద్దయ్య, పముజుల శంకరయ్య, సోమా భాస్కర్, చొప్ప వెంకటేశ్వర్లు, మాడ రాధాకృష్ణ, బత్తురి మురళి, వెంపులూరు శ్రీనివాసులు, పేరిశెట్ల శ్రీనివాసులు, పైడాకుల సుధాకర్, మధిర సుబ్బారావు మరియు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

### నేలటూరు క్రాస్ రోడ్ వద్ద అక్రమ మద్యం పట్టివేత.



**ముత్తుకూరు, జనవరి 3 (మేజర్ న్యూస్)** ఏపీ జెన్కో థర్మల్ కేంద్రం రోడ్డు మార్గంలో నేలటూరు క్రాస్ రోడ్డు వద్ద బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఎస్ నాగరాజును అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ మొగల్, సిబ్బంది సతీష్ బాబు, రామకృష్ణ తదితరులు ఈ దాడి చేశారు.

# జీవిత భద్రతకు పోస్టల్ శాఖ పనిచేస్తుంది.

## పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు.



**ముత్తుకూరు, జనవరి 3 (మేజర్ న్యూస్)** జీవిత భద్రతకు పోస్టల్ శాఖ పనిచేస్తుందని నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్కీమ్స్ పట్ల ప్రజలు అవగాహన పొందే విధంగా జనంలోకి మనం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ర్యాలీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పోస్టల్ శాఖ అమలు చేస్తున్న అనేక స్కీమ్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పొదుపు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇన్స్పెక్టర్ సూచించారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ప్రతి ఒక్కరు ప్రయోజన పొందాలని ఆయన పేర్కొన్నారు. గ్యాగ్ పాలసీని తీసుకుంటే అనేక లాభాలు ఉన్నాయని ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటా ముందస్తు సంక్రాంతి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి




**మర్రిపాడు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి అందచేస్తున్న సామాజిక పించను నగదు పెంచి అందచేస్తుండడంతో ప్రతి ఇంటి ముందస్తు సంక్రాంతి పండుగ వచ్చిందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వైఎస్సార్ పించను కానుక రూ.3వేలు పెంపు ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత స్త్రీ విద్య కోసం అభ్యున్నతి కోసం కృషి చేసిన సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన ప్రతి ఒక్క హామిని నెరవేర్చారని, అందులో భాగంగా పించను నగదును పెంచుకుంటూ పోతూ జనవరి నెల నుంచడి రూ.3వేలు పించను అందచేస్తున్నారని, సామాజిక పించన్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరికి మరింత ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వోం ప్రతి నెల 1వ తేది వాలంటీర్లు ఇంటికి వచ్చి పించను అందచేయడం జరుగుతుందని, ఈ నెల పెరిగిన పించను అందచేసి లబ్దిదారుల కళ్లలో ఆనందం చూసేందుకే ఇలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారికి అందచేయడం జరిగిందని, పించను నగదుతో పాటు పించను తీసుకుంటున్న లబ్దిదారుల సంఖ్య కూడా పెరిగిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మన జిల్లాలో ఈ ఒక్క నెలలోనే 4408 పించన్లు మంజూరు కాగా అందులో మర్రిపాడు మండలంలో 84 నూతన పించన్లు మంజూరు కావడం జరిగిందని వివరించారు. అర్హతే ప్రమాణికంగా పించను అందచేసే విధానం, ఇంటికే అందచేసే పద్దతి, ప్రభుత్వం అందచేసిన ప్రతి రూపాయి నేరుగా వారి ఖాతాల్లోకే చేరే పద్దతులను దేశంలో మరే రాష్ట్రంలోనూ మరే ముఖ్యమంత్రి అమలు చేయలేదని, ఒక్క మన రాష్ట్రంలోనే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఈ కార్యక్రమాలను నెరవేర్చారని అన్నారు.ఇలాంటి వ్యవస్థను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనను ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేశారని, ముఖ్యంగా వాలంటీర్ల వ్యవస్థపై అర్థం లేని ఆరోపణలెన్నో చేశారని, వారి ప్రభుత్వం రాగానే ప్రతి ఇంటికి సంక్షేమం అందచేస్తున్న వాలంటీర్ల వ్యవస్థను తీసివేయాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటివన్ని చేస్తున్నారని అన్నారు.

గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత సంక్షేమ ప్రభుత్వానికి తేడాను ప్రజలే గమనించాలని, రానున్న మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ ఆలోచించి తమకు ఏ ప్రభుత్వం సంక్షేమ పాలన అందించిందో ఆలోచించి వారిని కొనసాగించాలన్నారు. తమ కుటుంబం 40 ఏళ్లుగా ఆత్మకూరు నియోజకవర్గంలోనే ఉందని, తన తండ్రి పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, డిగ్రీ కళాశాల ఏర్పాటు, జవహర్ నవోదయ విద్యాలయం కోసం స్వంత స్థలాన్ని అందచేశారని, జవహర్ నవోదయ విద్యాలయంలో చదివిన వారిలో ఎంతో మంది ఐఏఎస్ లు, ఐపీయస్ లు డాక్టర్లు అయ్యారని అన్నారు. అప్పట్లో రోడ్ల వసతి సక్రమంగా లేని ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారని, అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. . రైతులను కూడా ఈ విషయమై ప్రోత్సహించే విధంగా అవసరమైన చర్యలు తసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో, ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ ప్రభుత్వం రావాలని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని, ప్రచార బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన సమయం వచ్చిందని, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి మండల వైసీపీ కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి వైసిపి నాయకులు గాలిబోయిన రామ్మోహన్ బోదవాడ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రి భాయిపూలే జయంతి



**గూడూరు, మేజర్ న్యూస్**భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే జయంతిని ఘనం గా నిర్వహించారు. చిల్లకూరు మండల పరిధిలోని పాలిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో మహిళా టీచర్లను సన్మానం చేశారు. సావిత్రి భాయి పూలే చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు వివి కుమార్, శ్రీనివాసులు,మాధవయ్య,ప్రజేంద్ర, సురేంద్ర, చంద్రశేఖర్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, PARMAR GULAB JAIN W/o PARMAR DILIP KUMAR JAIN (Old Name) Bearing Passport No. L4082714 resident of D.No. 14-289, Kapu Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **GULAB JAIN W/o DILIP KUMAR JAIN (New Name).**

**PASSPORT LOST**

I, **SYED SABERA** W/o SYED SHABBIR, presently residing at D.No. 21-281, Janda veedhi, Nellore-524001, SPSR Nellore Dt.A.P, India affirm that my Original Passport bearing **K4742247** issued at Hyderabad on 14-08-2012 was lost by me on the way,while I was obtaining Xerox at Chinabazar S M Gold shop to Santhapet, Nellore on Dt. 31-12-2023 Finder Please inform at the above address.

**CHANGE OF NAME**

I, PARMAR DILIP KUMAR JAIN (Old Name) resident of D.No. 14-289, Kapu Street, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **DILIP KUMAR JAIN S/o PRATAP CHAND JI (New Name).**

**PASSPORT LOST**

I, **SYED SHABBIR** S/o SYED KALESHA, presently residing at D.No. 21-281, Janda veedhi, Nellore-524001, SPSR Nellore Dt.A.P, India affirm that my Original Passport bearing **K2566811** issued at Hyderabad on 14-02-2012 was lost by me on the way,while I was obtaining Xerox at Chinabazar S M Gold shop to Santhapet, Nellore on Dt. 31-12-2023 Finder Please inform at the above address.

**CHANGE OF SURNAME**

I, NAGARJUNA REDDY AMBARAPU (Old Name) resident of D.No. 16-4-663, Ramji Nagar, Near Childrens Park, Nellore-524001, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **AMBAVARAPU NAGARJUNA REDDY S/o AMBAVARAPU CHENNAIAH (New Name).**

# మున్సిపల్ కార్మికులకిచ్చిన మాటతప్పడం తగునా





## -9వరోజుకు చేరిన నిరవధికసమ్మె

## -వైసిపిరెబల్ కౌన్సిలర్ "సూరా" రిలేదీక్ష

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేయకుండా మాటతప్పడం తగునా అని వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డిలు ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించాలని, కనీసవేతనాలివ్వాలని పదేపదే అరిచిగీపెట్టినా ఆలకించనందున వారికి సమ్మె అనివార్యమైందన్నారు. సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయమైన కోర్కెల సాధనకోసం చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 9వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. వారికి మద్దతుగా మున్సిపల్ వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ఆ శిబిరంలో రిలేనిరాహారదీక్ష చేపట్టి వారికి సంఘీభావం తెలుపడంతోపాటు ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సూరా భాస్కరరెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, యూనియన్ నాయకులు ప్రసంగించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక మరిచారని, ఏమాత్రం అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిస్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా గతమంగళవారం వారు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మె చేస్తూ ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సూరా భాస్కరరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ కూడా అమలుకునోచుకోలేదని ఆయన విమర్శించారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపధకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతుండగా పారిశుధ్యకార్మిలకు వేతనం 18వేలుగా పెంచారని, ఇతర విభాగాల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపెంపు వర్తించేదిలేదన్నారని, కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆపస్" క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించిన జాయింట్‌డైరెక్టర్ "మువ్వా"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం (ఆపస్) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు, స్టిక్కర్లను విద్యాశాఖ జాయింట్‌డైరెక్టర్ (సర్వీసెస్) మువ్వా రామలింగం ఆవిష్కరించారు. ఆపస్ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శిలు కె.కె.రాజగోపాలాచార్యులు, పట్నం అనీల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించగా రామలింగం మాట్లాడుతూ అన్ని వివరాలతో రూపొందించిన ఈక్యాలెండర్లు, డైరీలు ఉపాధ్యాయులకు, ప్రజలకు బాగా ఉపయోగపడతాయన్నారు. అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆపస్ నాయకులు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వాటిని పంపిణీ ప్రారంభించారు. ఆత్మకూరులో అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర సహాధ్యక్షులు చక్రపాణి, రాష్ట్ర గౌరవసలహాదారు రమేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాము, ఎల్.వాసు, శ్రీనివాసులు, నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి, ఆర్థికకార్యదర్శి మణికందరాచారి, సహప్రధానకార్యదర్శి జయరాజేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం పెంచలరెడ్డి, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## .సంఘసంస్కర్త, రచయిత్రి, తొలిఉపాధ్యాయిని సావిత్రీబాయిపూలే



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారతీయసంఘ సంస్కర్త, రచయిత్రి, నిమ్నవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మరియు మహిళావిద్య ఆకాంక్షతో బాలికల పాఠశాల ప్రారంభించి బోధనచేసిన తొలిఉపాధ్యాయిని సావిత్రీబాయిపూలే అని వెన్నవాడ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె స్ఫూర్తిగా ఉపాధ్యాయిని ఆర్.జీవనిని పాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్‌పర్సన్ డి.సునంద, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్‌లు శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ కులవ్యవస్థకు, పితృసామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృస్యుల, మహిళల సకల హక్కుల కోసం సావిత్రీబాయిపూలే, జ్యోతిరావుపూలే దంపతులు పోరాటం తమహక్కుగా భావించారని పేర్కొన్నారు. ఆమె ప్రపంచంలోనే తొలి ఉపాధ్యాయిని, స్త్రీల అభివృద్ధికి విద్య అవసరమని భావించి తానే ఉపాధ్యాయినిగా మారిందని తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో అట్టడుగువర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లును,సాంప్రదాయాలను, ఆదిపత్యవర్గాలను ధిక్కరించి అవమానాలు సైతం లెక్కచేయకుండా మడమతిప్పకుండా ఉపాధ్యాయురాలుగా కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఆమెను స్మరించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## .సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడివో

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలంలోని మహిమలూరు, రామస్వామిపల్లి, చెర్లోయడవల్లి సచివాలయాలను బుధవారం స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల19వతేదీన విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125అడుగుల విగ్రహావిష్కరణ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈనెల8వతేదీన అన్ని అంబేద్కర్ విగ్రహాలను పూలమాలలతో అలంకరించాలన్నారు. ఆ విగ్రహాల వద్ద రాజ్యాంగపీఠిక ప్రతిజ్ఞ చేయాలన్నారు. అన్ని స్కూళ్ళు, కాలేజిల్లో విద్యాశాఖ తరపున విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలను నిర్వహించి బహుమతులందజేయాలన్నారు. 9వతేదీన మండల, డివిజన్,జిల్లా స్థాయిల్లో ఉద్యోగులు, వివిద రంగాలకు చెందిన మేధావులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి డాక్టర్ అంబేద్కర్ జీవితచరిత్ర, సోషల్‌జస్టిస్ అంశాలపై చర్చావేదిక నిర్వహించాలని, ప్రత్యేక బ్యానర్ ఏర్పాటుచేసి సంతకాలు సేకరించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని , 10వతేదీన డివిజనల్ స్థాయిలో రక్తదానశిబిరాలు నిర్వహించాలని, 12వతేదీన మానవహారం నిర్వహించి డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలున్న కూడళ్ళలో కళాప్రదర్శనలు నిర్వహించాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈనెల19వతేదీన విజయవాడలో జరిగే డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి సచివాలయం నుండి ఐదుమంది వెళ్ళేలా చూడాలన్నారు. సచివాలయాల స్థాయిలో జరగాల్సిన అన్న కార్యక్రమాలు విజయవంతంగా జరపాలని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయంతి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు పట్టణంలోని ఆదిఆంధ్రాప్రాధమిక పాఠశాలలో బుధవారం సావిత్రీబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని మాలకొండమ్మ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పూలే స్ఫూర్తిగా మాలకొండమ్మను సహోపాధ్యాయుడు నాగేంద్ర, తదితరులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. సంఘసంస్కర్త, మహిళా విద్యను ప్రోత్సహించిన తొలి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని వారు పేర్కొన్నారు. పూలే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిముగ్గుల పోటీలు ఈనెల7న

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరుపట్టణంలో శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి సహకారంతో తెలుగుభారతిసేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 7వతేదీన సంక్రాంతి ముగ్గులపోటీలు నిర్వహిస్తామని సమితి ప్రతినిధులు తెలిపారు. స్థానిక అలఘునాధస్వామి గుడి ప్రక్కన రైస్‌మిల్లు ఆవరణలో ఈ పోటీలను నిర్వహిస్థామని వారు తెలిపారు. ముగ్గుల పోటీలతోపాటు కర్రసాము, కుస్తీ పోటీలు కూడా నిర్వహిస్తామని, ఆసక్తిగలవారు ఈనెల 5వతేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తాము ఈకార్యక్రమం ఏర్పాటు చేయనున్నామన్నారు.

## తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి సమర్థతకు రెండవసారి పట్టం

## నాయుడుపేట ఏఎంసీ

## చైర్మన్ గా తంబిరెడ్డి నియామకం.

## పలువురు హర్షం, ప్రశంసలు,శుభాకాంక్షలు వెల్లువ.



**తిరుపతి జిల్లా నాయుడుపేట మేజర్ న్యూస్** రాజకీయ విలువలు, సమర్థవంతమైన నాయకత్వం, ప్రజా పాలన,నిత్యం అందుబాటులో ఉండి,ప్రజా సమస్యల పరిష్కారానికి,పార్టీ పటిష్టతకు పని చేస్తున్న తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి సమర్థతకు ప్రభుత్వం పట్టం కట్టింది.తిరుపతి జిల్లా, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెండోసారి తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు అందాయి.వైకాపా నాయుడుపేట మండల అధ్యక్షులు తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డికి ఏఎంసీ చైర్మన్ గా మరో ఆరు నెలలు పొడిగిస్తూ నియమక ఉత్తర్వులు వెలువడడంతో పలువురు ప్రముఖులు ప్రశంసించి, అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన్న అభిమానించే ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంటే ఉండి పార్టీకి విధేయుడుగా,విశ్వాపాత్రులుగా ప్రజాసేవే లక్ష్యంగా సేవలందించిన తంబిరెడ్డికి పదవి కేటాయించడం అభినందనీయమన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోనూ, నాయుడుపేట మండలాల్లోని ప్రతి గ్రామంలో అందరివాడుగా సుపరిచితుడుగా పేదల పక్షపాతిగా పేరొందిన తంబిరెడ్డి ప్రజా నేతగా అంచలంచెలుగా ఎదిగారు.నాడు గడపగడప కార్యక్రమం నుండి నేడు ఇంటింటికి జగనన్న కార్యక్రమం వరకు పార్టీ పిలిపిచ్చిన ప్రతి కార్యక్రమంలోనూ,ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తూ,ప్రజా సేవకుడిగా,సమర్థత,విధేయత, విశ్వసనీయత,విలువలు కలిగిన నాయకుడిగా ప్రజాదరణ పొందారన్నారు. తంబిరెడ్డి సేవలకు సముచిత స్థానం కల్పించడంపై స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన అభిమానులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నేతలు





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి వైసిపి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఆయననుఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేర్నాటి రాహుల్ లు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.2024వ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి ఆశయం నెరవేరాలని వారు ఆకాంక్షించారు.

# పొర్లు దండాలతో మున్సిపల్ కార్మికుల నిరసన.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు పొర్లు దండాలు పెట్టారు. అనంతరం మున్సిపల్ కార్మికుల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిన్న రాష్ట్ర మున్సిపల్ యూనియన్ నాయకులు మంత్రుల బృందంతో చర్చలు విఫలం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వలేమని అది పగటి కల అని ఆయన చెప్పడం హాస్యాస్పదమని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం కూడా పగటికలే అని అభివర్ణించారు. వైసిపి మంత్రులు చర్చలు జరిపి సమ్మెను విరమణ చేసేందుకు కాకుండా కాలయాపనకే చర్చలు జరుపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ మున్సిపల్ సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతకుముందు మున్సిపల్ కార్మికులు కమిషనర్ శ్రీనివాసరావుతో స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా చర్చించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు వెంకటరత్నం, మధు, తేజ, మైలారి శ్రీనివాసులు, నెలవల మస్తానయ్య, మహా లక్ష్మమ్మ, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు అందరికీ చేరువయ్యేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**చేజర్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చేజర్ల సచివాలయంలో పరిదిలోని చేజర్ల, బోడిపాడు గ్రామలలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అధికారులు, బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరువయ్యేలా చేయటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం అన్నారు. మహిళల వంట ఇంటి కష్టం పడకుండా ఉండాలని ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా వంట గ్యాస్, ఆయుష్మాన్ భారత్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సదుపాయం ప్రధాన మంత్రి కల్పించారని తెలిపారు. ఎలాంటి గ్యారంటీ లేకుండా బ్యాంక్ లోన్స్ ఇవ్వడం జరిగిందని, సమాజం లోని అన్ని వర్గాలను మదిలో ఉంచుకొని ప్రధానమంత్రి పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ యాత్ర సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు చేరుతుందన్నారు. ముఖ్యంగా పీఎం ఆవాస్ యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్ఆర్ఈజీఏ, వడ్డీ లేని రుణాలు, వ్యవసాయ సంబంధిత పథకాలపై ఆడియో విజువల్ వాన్ ద్వారా ప్రజలకు అవగాహన



కల్పిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు 100 శాతం అందచేయడమే సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య, జిల్లా ఉపధ్యక్షులు బత్తల కిష్ణయ్య, ఎంపిడిఓ యస్కె కరీముల్లా, బిజెపి నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 108అంబులెన్స్ ఉద్యోగులకు ఇచ్చినహామీని నెరవేర్చాలని వినతి.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 108 అంబులెన్స్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ,వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు కు 108 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం నాయకులు వినత పత్రం అందజేశారు. తొలితవారు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో 108 ఉద్యోగుల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో ఇచ్చిన హామీ పై 108 అంబులెన్సు ఉద్యోగుల సంఘం రాష్ట్రఅధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు కె. వెంకట్రామిరెడ్డి ఆద్వర్యంలో 108 అంబులెన్సు లలో పని చేస్తున్న ఇ ఎం టి, పైలట్ లను వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తిస్తూ,సర్వీస్ వేయిటేజ్



కల్పిస్తూ జి ఓ విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 193 వ జయంతి



## సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు:

## వుల్లిపాయల శంకరయ్య

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** నెల్లూరులోని బి. సి స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యాలయం నందు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వుల్లిపాయల శంకరయ్య మహాత్మ జ్యోతిరావు పూలే గారి సతీమణి సావిత్రిబాయి పూలే 93వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల, మత కక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆధునిక సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే, బహుజనుల బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సమాజానికి సమాజానికి జ్ఞాన బోధ చేసి బహుజన సమాజ స్వాప్నికురాలుగా పేరు పొందారని తెలిపారు. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లా నాయగావ్ గ్రామంలో లక్ష్మీ బాయి, ఖండోజీ దంపతులకు జన్మించారని, వివాహం నాటికి నిరక్షరాస్యులుగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే ఆమెకు చదువుపై ఉన్న ఆసక్తిని గుర్తించి ఆమెకు విద్య బోధన చేశారని పేర్కొన్నారు. ఆమె చేసిన పలు ఉద్యమాలను, మంచి పనులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఉమామహేశ్వరి, ఎస్ సునీత, ఏ మురళి, బి శ్రీనివాసులు, మాధవ రాజు, దయాకర్ యాదవ్, చంద్ర, జయరామరాజు, సునీల్, బ్రహ్మయ్య, షేక్ బాషా, రంగబాబు, మధు తదితరులు పాల్గొన్నారు

# అధికారులకు నేతలకు శుభాకాంక్షలు తెలిపిన కిలివేటి కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి అధికారులకు వైసీపీ నాయకులకు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.ఇందులో భాగంగా మొదటిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి ని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని,జిల్లా స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి ని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ని శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# సావిత్రి బాయి పూలే అవార్డు గ్రహీతలకు సన్మానం



**కోట మేజర్ న్యూస్** జాతీయ ఉపాధ్యాయ మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులకు బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంపీడీవో మారెళ్ళ భవాని , ముఖ్య అతిథులుగా ఎంఈఓ మస్తానయ్యలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంఈఓ 2 మస్తానయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్త్రీ విద్యను ప్రవేశపెట్టిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులుకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం అవార్డు గ్రహీతలు శ్యామల ,ఎస్.కె షహతాజ్ ,అనురాధలకు పూల మాలలు,శాలువాలతో సత్కరించి అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, తాసిల్దార్ పద్మావతి ,ఎంఈఓ శైలజ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం, స్త్రీ విద్యకు పాటుపడ్డ మహిళ, చదువుల తల్లి,సంఘ సంస్కర్త,భారతదేశ మొట్టమొదట మహిళ ఉపాధ్యాయురాలు, రచయిత్రి, మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం ఐన సావిత్రి భాయ్ పూలే జన్మదిన వేడుకలు నాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పునబాక గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అట్ల కిషోర్ గౌడ్ సావిత్రి భాయ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ



కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిందెటి వెంకటేశ్వర్లు, రమణయ్య, గణేష్, నవీన్, నీలాం వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అసిస్టెంట్లను పదోన్నతులు కల్పించండి..

### తాసిల్దార్ నాగరాజు వినతిపత్రం...

**సంగం.మేజర్ న్యూస్.** సంగం తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 6 అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం బుధవారంఅందించారు.తమకు గ్రేడ్ 6 నుండి గ్రేడ్ 5 గా పదోన్నతి కల్పించినందువలన ఎంతో నష్ట



పోతున్నామని అన్నారు.తమకు మండల లెవల్ పదోన్నతులు కానీ ,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ లుగా కానీ పదోన్నతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# అవ్వా తాతల పెన్షన్లో విఫలమైన జగన్ సర్కార్

### విడతల వారీగా 1000 రూపాయలు పెంచుడానికి 5 సంవత్సరాల కాలంపట్టిందా
### ఏకకాలంలో పెన్షన్ 10 రెట్లు పెంచిన ఘనత చంద్రబాబుది
### ఎన్నికల ముందు 45 సంవత్సరాలు దాటితే పింఛన్ అని ఎగ్గొట్టిన ప్రభుత్వం
### మండల యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :-**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2019 సంవత్సరంలో ముఖ్యమంత్రి అయిన తర్వాత వృద్ధులు, వితంతువులు,వర్మకారులు కల్లుగీత కార్మికులు మరియు ఒంటరి మహిళలకు విడతలవారీగా 1000 రూపాయలు పెన్షన్ పెంచడానికి 5 సంవత్సరాలు కాలపరిమితి పట్టిందని మండల యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి ఆరోపించారు.మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో నూతనంగా ఏర్పడినఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి వృద్ధులు, వితంతువులకు 200రూపాయలు ఉన్న పెన్షన్ ఏకకాలంలో 2000 వేల రూపాయలు, వికలాంగులకు3000 రూపాయలు పెంచడమే కాకుండా నూతనంగా డప్పు కళాకారులు,కారులు ఒంటరి మహిళలు మరియు సంగీత కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని వేలూరు కళ్యాణ్ రెడ్డి మీడియాకు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా అనాటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చారని వేలూరు గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువవచ్చిందనే నిబంధనలతో అవ్వ తాతలకు పెన్షన్ కట్ చేసి రోడ్డున పడేశారని వేలూరు ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 5 సంవత్సరాలలో అవ్వ,తాతలు మరియు ఒంటరి మహిళలు పెన్షన్ పెంపు విషయాన్ని పట్టించుకోకుండా తీరా అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడేసరికి ఇప్పుడు అవ్వా తాతలు మరియు ఒంటరి మహిళలు గుర్తుకొచ్చారా అని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై వేలూరి మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమిని ఎవరూ ఆపలేరన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సామాజిక పెన్షన్ దారులైన వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు,ధర్మకారులు, డప్పుకళాకారులు,కల్లుగీత కార్మికులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిసిపోయే విధంగా ఓడిస్తారనే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కొద్ది రోజులలో ఏర్పాటు కాబోయే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాడు ముఖ్యమంత్రి అయిన తరువాత వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,ఒంటరి మహిళలు, దర్మకారులు, డప్పు కళాకారులు మరియు కల్లుగీత కార్మికులకు న్యాయం జరుగుతుందని వేలూరు ఆశాభావం వ్యక్తంచేశారు.

### రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలంలోని తిప్ప గ్రామం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా మండలంలోని 30 మంది మహిళ ఉపాధ్యాయునిలకు మండల విద్యాశాఖ అధికారుల అధ్యక్షతన శ్రీ రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ట్రస్ట్ కన్వీనర్ మెతుకు రాజేశ్వరి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయునీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే గారు అనీ వారినీ ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1, పిల్ నరసింహ రావు,ఎంఈఓ-2,యం జయమ్మ,పాటశాల ప్రిన్సిపాల్ పి.పద్మ, ట్రస్ట్ కన్వీనర్ మెతుకు రాజేశ్వరి,సరస్వతి నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ ఎం.ప్రసాద్ రావు,రవి,కృష్ణ ప్రసాద్, కిషోర్, మండలంలోని ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ.



గూడూరు రూరల్.మేజర్ న్యూస్. ప్రగతి సేవా సంస్థ గూడూరు "4వ వార్షికోత్సవం" సందర్భంగా బుధవారం గూడూరు లో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో""%ణతీ జ.=% రెడ్డి ఆరోగ్య సంజీవని"అనే కార్యక్రమం ద్వారా %ణతీ%.జనార్దన్ రెడ్డి %ణతీ%. రోహిణి సహాయ సహకారాలతో %ఖా×ఱూ% వ్యాధి బాధితులు 30 మందికి ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం .నిర్వహించారు. కార్యక్రమంలో.అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు,%ణతీ%. రమేష్ కుమార్. సాయి,కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు,ధయాకర్., ప్రభాకర్.%ఖ=వీ%, వాచ్ షాప్ రాము,శివకుమార్ రెడ్డి . కుమార్ నాయుడు. పిల్లిల శీను,నాగరాజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు అందుబాటులో అన్నిరకాల రక్త పరీక్షలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని ప్రజలకు అన్ని రకాల రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అందుబాటులో ఉన్నాయని మండల వైద్యాధికారి సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రక్తపరీక్షలలో భాగంగా టైఫాయిడ్ మలేరియా కామెర్లు డెంగ్యూ థైరాయిడ్ బ్లడ్ ప్లేట్ లెట్స్ వంటి వివిధ రకములైన రక్తముకి సంబందించిన పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ అవకాశంన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రజా సంక్షేమమే... ప్రభుత్వ లక్ష్యం



## ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి వారి సంక్షేమమే వైసిపి పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి అన్నారు. అనంతసాగరంలో మంగళవారం పెంచిన 3000 రూపాయల పింఛను ఆయన ప్రారంభించారు. సందర్భంగా లబ్ధిదారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్షేమ పాలన కావాలంటే మరల వైసీపీ పార్టీకే పట్టం కట్టాలని అన్నారు. 2019లో మండలంలో 1.20 కోట్లు ప్రతినెల పింఛన్ ద్వారా అందించామని ప్రస్తుతం ఆ సంఖ్య 1.90 కు పెరిగిందని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య కూడా 6400కు పెరిగినదని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక పార్టీ అనుకూల సభ్యులకు, జన్మభూమి కమిటీ ఆమోదం తెలిపిన వారికి ఇచ్చేవారని ఆ పరిస్థితి మారింది అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పెన్షన్ కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజా సంక్షేమ పథకాల పాలనను వ్యంగంగా చిత్రీకరిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తూ ఉండటం దారుణం అన్నారు. నూతన పింఛన్ దారులకు నగదును ఆయన అందజేశారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# ప్రజా సంక్షేమమే... ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి వారి సంక్షేమమే వైసిపి పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి అన్నారు. అనంతసాగరంలో మంగళవారం పెంచిన 3000 రూపాయల పింఛను ఆయన ప్రారంభించారు. సందర్భంగా లబ్ధిదారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్షేమ పాలన కావాలంటే మరల వైసీపీ పార్టీకే పట్టం కట్టాలని అన్నారు. 2019లో మండలంలో 1.20 కోట్లు ప్రతినెల పింఛన్ ద్వారా అందించామని ప్రస్తుతం ఆ సంఖ్య 1.90 కు పెరిగిందని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య కూడా 6400కు పెరిగినదని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక పార్టీ అనుకూల సభ్యులకు, జన్మభూమి కమిటీ ఆమోదం తెలిపిన వారికి ఇచ్చేవారని ఆ పరిస్థితి మారింది అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పెన్షన్ కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజా సంక్షేమ పథకాల పాలనను





వ్యంగంగా చిత్రీకరిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తూ ఉండటం దారుణం అన్నారు. నూతన పింఛన్ దారులకు నగదును ఆయన అందజేశారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# జగనన్న కాలనీలో రాజకీయాలు తగవు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన జగనన్న కాలనీ జగనన్న పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో ఒక భాగంగా కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి వద్ద పేదలకు నిర్మిస్తున్న ఇంటి నాణ్యత పనుల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేదని లబ్ధిదారులు వెల్లడించారు. పేదలకు ఇచ్చే ఇళ్లను రాజకీయ నాయకులు స్వార్థంతో పేదల కడుపు కొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఏ పార్టీ అయినా పేదల పక్షాన నిలబడాలి కానీ స్వార్థం కోసం టిడిపి నాయకులు పేదలకు కాలనీలు రాకుండా అడ్డుపడుతున్నారన్నారు మాకు ఇచ్చిన కాలనీలో మేమే దగ్గర ఉండి కట్టించుకుంటున్నామని లబ్ధిదారులు పేర్కొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు జగనన్న ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేసి ఆ



స్థలంలో ఇంటి నిర్మాణానికి కావలసినటువంటి అన్ని రకాల వస్తువులను సమకూర్చి నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు పేదల కడుపు కొట్టవద్దని వేడుకున్న లబ్ధిదారులు వేడుకున్నారు.

## వైట్ కుప్పం గ్రామం లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం పూడి రాయదొరువు గ్రామ పంచాయతీ వైట్ కుప్పం గ్రామం లో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది. క్రీడాకారులు కు క్రికెట్ బ్యాట్లు, క్రీడా సామాగ్రి ని పంపిణీ చేశారు. మొదట ఎంపీడీఓ తోట గోపి నాథ్ బౌలింగ్ చేయగా, ఉప సర్పంచ్ భూధనం వెంకట రత్నం బ్యాటింగ్ తో క్రికెట్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ తోట గోపి నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా అయిదు రకాల క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కబాడీ, కోకో, క్రికెట్, వాలీబాల్, బాల్ బాట్మెంటన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బి వెంకటరత్నం, ఎమ్ ఈ ఓ నాసీమ్ అలీ సచివాలయం సిబ్బంది, క్రిడకారులు వై కా పా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న మహా నేత జగనన్న-మేకపాటి

**సీతారామపురం మేజర్ న్యూస్** ఎన్నికల సమయంలో అవ్వ తాతలకు 3000 పెన్షన్ ఇస్తానన్న మాట నిలబెట్టుకున్న మహాత నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన 3000 పెన్షన్ పెంపు ఉత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని మూడువేల పెన్షన్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు .సామాజిక పింఛన్లు అందుకున్న ప్రతి ఒక్కరికి మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో ప్రతినెల 1వ తేదీన వాలంటీర్లు ఇంటికి వచ్చి మరి పెన్షన్లు అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెరిగిన ఫంక్షన్ అందుకున్న ప్రతి కుటుంబంలో ముందస్తు సంక్రాంతి పండగ వచ్చినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ చింతం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర వింగ్ అధ్యక్షులు పాలగిరి అల్లురు రాజు, మండల వైఎస్సార్సీపీ గౌరవ నాయకులు పాణ్యం రమణయ్య, మండల ఉపాధ్యక్షురాలు నేలటూరి శారమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు గోరంట్ల తిరుపాలు, కలివేల ఎలీషా కుమార్, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గయ్య ,మాజీ ఎంపీపీ నేలటూరు అబ్రహం, మండల జేసిఎస్ అధ్యక్షులు బాలినేని మాబయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు రామిశెట్టి తిరుపతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపాలు, సచివాలయ కన్వీనర్లు పిడతల ఓబులేసు, కలివేల సతీష్ కుమార్, గుర్రం వెంకటసుబ్బయ్య, లకిడి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం ల పైప్రజలకు అవగాహన..

### ఆర్డీవో మధులత..



**సంగం.మేజర్ న్యూస్.** సంగం మండలం దువ్వూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఆత్మకూరు ఆర్డీవో మదులత సీనియర్ సిటిజన్స్ ,పీడబ్ల్యుడి ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన బుధవారం కల్పించారు. ఈవిఎం లో ఓటు వేసే విధానాన్ని వారికి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారిచేత ఈవిఎం లో ఓటు వేయించి వారికి పూర్తిగా అవగాహన కల్పించారు. ఎవరూ ఈవీఎంల పట్ల అపోహలు చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఏఎస్ఓ ప్రసాద్ ,మాజీ జడ్పిటిసి దేవస్థానం తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

## -మాజీ ఎమ్మెల్యే బొల్లినేని




**ఉదయగిరి మేజర్ న్యూస్.** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి పట్టణంలో అధికారులు, పాలకులకు పరిశుభ్రత పట్టడంలేదని, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, రహదార లను మెరుగుపరిచేందుకు చేపట్టిన చర్యలు శూన్యమని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. బుధవారం ఉదయగిరి పట్టణంలోని యూనియన్ రోడ్డు , గుం తబజార్, ప్రభుత్వ వైద్యశాల తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర చేపట్టి ఇంటింటికి మేనిఫెస్టో కరపత్రాలను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఉదయగిరి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, రహదారులను బాగుపర్చి ప్రజల కష్టాలను తీరుస్తామన్నారు. ఉదయగిరి దుర్గంపైకి రోప్వే ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. టీడీపీ హయాంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహకారంతో ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు కేంద్రం నుంచి రూ.460 కోట్లు నిధులు మంజూరు టెండర్ పిలవగా అధికారంలోకి వచ్చిన వైసీపీ దానిని రివర్స్ టెండర్ పేరుతో రద్దు చేసిందన్నారు. తాము అధికారంలోకి రాగానే మళ్లీ టెండర్లు పిలిచి తాగునీటి కష్టాలు తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, టీడీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బీవీ రామారావు, నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు. నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, నరసింహా, సంధానీ, సజిల్, శ్రీకుర్తి రవీంద్రబాబు, మాబాషా, శివకృష్ణ బాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయిపూలే జయంతి

**గూడూరు, మేజర్ న్యూస్** భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే జయంతిని ఘనం గా నిర్వహించారు. చిల్లకూరు మండల పరిధిలోని పాలిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో మహిళా టీచర్లను సన్మానం చేశారు. సావిత్రి భాయి పూలే చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు వివి కుమార్, శ్రీనివాసులు,మాధవయ్య,ప్రజేంద్ర, సురేంద్ర, చంద్రశేఖర్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# యానాది శెట్టి కాంస్యం విగ్రహాన్ని ప్రతిష్టిస్తా.





## సంతాప సభలో పాల్గొన్న కావ్య.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం స్థానిక బృందావనం కల్యాణ మండపంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు ఏఎంసి చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి సంతాప సభలో కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొని అనంతరం మాట్లాడుతూ, కావలి అభివృద్ధికి చిరునామా అని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడుతూ, ప్రతి ఒక్కరికి కావలి పట్టణంలో ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి పేరు పెట్టి పలకరించగలిగిన వ్యక్తి రాజకీయ నాయకుడు జిల్లాలో కానీ ఎవరైనా ఉన్నారంటే అది ఒక యానాదిశెట్టి అని చెప్పుకోవచ్చు అని తెలిపారు. కావలి పట్టణంలో స్వార్థపూరిత రాజకీయాలు కాకుండా విలువలతో కూడిన రాజకీయాలు నడిపారని, ఎంతోమంది తను నమ్ముకున్న వ్యక్తులకు రాజకీయ భవిష్యత్తుని ఇచ్చిన వ్యక్తిగా ఈరోజు కావలి పట్టణంలోనే కాదు చుట్టుపక్కల గ్రామాల్లోని తనంటే అభిమానించే వ్యక్తులు ఎంతో మంది ఉన్నారు. అటువంటి మహానుభావుడిని ఈరోజు ఈ సంస్కరణ సభలో చెప్పుకుంటున్నామంటే ఆయన ప్రజలకు అందించిన సేవలు కావచ్చు రాజకీయ ంగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన వ్యక్తి గ్రంధిఅని ఆయన తెలిపారు. కావలిలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చేసిన వ్యక్తి గ్రంధి అని వారి సంస్కరణ సభలో భావోద్వేగంతో తనలో ఉన్న మాటలు ను వ్యక్తపరిచి నా సొంత ఖర్చులతో ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టానని ఆయన తెలిపారు.

## కావ్యాన్ని కలిసిన మాజీ ఏఎంసీ మలిశెట్టి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం బుధవారం ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డిని మాజీ ఏఎంసీ చైర్మన్ మాజీ తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందించారు. కావలి పట్టణంలో జరుగుచున్న రాజకీయ పరిస్థితులను చర్చలను మారుతున్న పరిణామాల గురించి కొద్దిసేపు చర్చించుకున్నారు

## చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బుడంగుంటలో పలక వెంకా రెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగు తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి బుధవారం వారి గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి వారి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వైయస్సార్ పెన్షన్ కార్యక్రమానికి హాజరైన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోకావలి మండల ప్రజాపరిషత్ కార్యాలయం బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో ప్రకటించిన విధంగా వృద్ధులకు వితంతువులకు పెన్షన్ను 3000 ఇస్తానని ఆరోజు ప్రజలకు ఇచ్చిన మాట నిజం చేశారు. ఆ విధంగానే ఈరోజు వైయస్సార్ పెన్షన్ 3000 పెంచి బుధవారం ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పాదయాత్రలో ప్రకటించిన ప్రకారం హామీలన్నీ నెరవేర్చారని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో జగనన్న చేస్తున్న అభివృద్ధిని చూసి 2024లో ఓట్లు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు కే శివకుమార్ రెడ్డి, ఎంపీపీ కావలి జడ్పిటిసి జంపని రాఘవులు, మాజీ జడ్పిటిసి కందుల శ్రీనివాసులు, మార్కెటింగ్ చైర్మన్ సన్నీ బోయిన ప్రసాద్, కావలి ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్, కుమార్ కె.వి.నారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు, సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం తోడ్పాటు అందిస్తే హై స్కూల్ ఇంకా అభివృద్ధి చేస్తాం : ఆది కేశవులు రెడ్డి

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :**తోటపల్లి గూడూరు మండల కేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దివంగత విద్యాదాత ప్రముఖ పారిశ్రామికవేత్త నాయుడు దశరథరామిరెడ్డి 25వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు దాత పారిశ్రామికవేత్త నాయుడు ఆదికేశవుల రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ తండ్రి కీర్తిశేషులు నాయుడు దశరథరామిరెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలకు తమ నాయుడు నాగేశ్వరమ్మ వేదిక ట్రస్టు ద్వారా అందించిన రూ 65 లక్షల విరాళానికి ప్రభుత్వం ద్వారా రావలసిన రూ రెండు కోట్ల 10 లక్షలు విడుదల చేసినట్లయితే కళాశాల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా సర్వేపల్లి నియోజకవర్గంలో ఈ జూనియర్ కళాశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి కళాశాలకు రావలసిన మ్యాచింగ్ గ్రాంట్



రెండు కోట్ల పది లక్షలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. హై స్కూలు కళాశాలలో ఉత్తమ మార్కులు పొందిన వారిని అభినందించి ప్రోత్సాహకాలు అందించారు. అలాగేకళాశాలకు హైస్కూలుకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించిన సమావేశంలో నాయుడు వెంకట నర్సారెడ్డి, ఎన్ డి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్ కుమార్ ఉపాధ్యాయులు బాలకృష్ణ పాఠశాల మరియు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఒకటో పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండవీ శ్రీనివాసరావు బదిలీ అయ్యారు వారి స్థానంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ ఒకటో పట్టణ స్టేషన్కు జనవరి ఒకటో తేదీన బాధ్యతలు చేపట్టారు. అనంతరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బుధవారం కాటూరు శ్రీనివాసులు బాధ్యతలు బాధ్యతలు చేపట్టారు.



## పులిమి పులిమికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.

**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణం బుడంగుంట గ్రామంలో పులిమి రమణారెడ్డి మృతి చెందారు విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం వారి గృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలను మాల వేసి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.


**పాస్‌పోర్ట్, మార్క్‌లిస్ట్ పోయినవి.**

సోమల వెనిప్రియ తండ్రి సోమల భాస్కర్ తేది 02.11.2023న సరస్వతీ నగర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద జెరాక్స్ కొరకు పోవుచుండగా పాస్‌పోర్ట్ నెం.L5782075, 10వ తరగతి మార్క్ లిస్ట్ పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేలియజేయగలరు.

సోమల భాస్కర్ : 76708 78025